# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :121 EDITOR:CHERUKU UPENDAR, DATE: THURSDAY 07 SEPTEMBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 122 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 07 సెప్టెంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల వెట్‌రన్ ప్రారంభం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



ఈనెల 16న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల వెట్ రన్ ప్రారంభం కానుంది. నార్లాపూర్ ఇన్ టేక్ వద్ద అయన స్విచ్ ఆన్ చేసి ప్రారంభించనున్నారు. ప్రపంచంలోనే భారీ పంపులతో ఎత్తిపోతలకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సిద్ధమయింది. 2 కిలో మీటర్ల

మిగతా 2 లో...

## G20 @ యువ అధికారులు

भारत 2023 INDIA

### జీ-20 శిఖరాగ్ర సమావేశ నిర్వహణకు 100 మంది యువ అధికారులకు అవకాశం

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అద్భుత ఆలోచన : ప్రత్యేక కార్యదర్శి ముక్తేష్ పరదేశ్






న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

ప్రధాని నరేంద్ర మోదీ జీ-20 సదస్సుపై ఓ అద్భుతమైన ఆలోచన చేశారు. ఢిల్లీలో జరగబోతున్న ఈ జీ-20 శిఖరాగ్ర సమావేశ నిర్వహణలో వివిధ శాఖలకు చెందిన 100 మంది యువ అధికారులకు అవకాశం ఇవ్వాలని సూచించారు. సివిల్ సర్వెంట్లకు అవకాశం కల్పించే విషయం గురించి జీ-20 ఇండియా ప్రత్యేక కార్యదర్శి ముక్తేష్ పరదేశీ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏర్పాట్లపై మాట్లాడుతూ అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. దాదాపు ఏడాది నుంచి ఈ సదస్సు కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. ఇందుకోసం దాదాపు 60 ప్రాంతాల్లో 200 సదస్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇది చాలా పెద్ద ప్రాజెక్టు అని తెలిపారు. అలాగే ఇందుకోసం ప్రధాని నరేంద్ర మోదీ సూచన మేరకు అనుభవజ్ఞులైన సీనియర్, యువకులైన జూనియర్ సివిల్ సర్వెంట్లను భాగస్వాములను చేసినట్లు తెలిపారు. జీ-20 నిర్వహణ కోసం మంత్రివర్గ నిర్ణయంతో ఓ సెక్రటేరియట్‌ను ఏర్పాటు చేశారని ముక్తేష్ తెలిపారు. అలాగే దీని కార్యదర్శులుగా జాయింట్ సెక్రటరీ పైస్థాయి అధికారులు 10 మంది పని చేస్తున్నారని పేర్కొన్నారు. కానీ ఇలాంటి ఒక పెద్ద సదస్సు నిర్వహించాలంటే వీరు మాత్రమే ఉంటే సరిపోదని.. అందుకే మరో రెండు దశల్లో మరికొంత మందిని తీసుకన్నామని చెప్పుకొచ్చారు. వీటిల్లో విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయం, వివిధ దౌత్య కార్యాలయాల నుంచి సిబ్బంది తమకు సాయంగా వచ్చినట్లు వివరించారు. వారిని శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసినట్లు తెలిపారు. వీటితో పాటు ఆ సిబ్బంది వివిధ గ్రూపులతో కలిసి పని చేస్తున్నారు ముక్తేష్ స్పష్టం చేశారు. వంద మందికి పైగా వివిధ కేడర్లకు చెందిన యువ సివిల్ సర్వెంట్లను ఈ సదస్సులో భాగస్వాం చేస్తే.. వారు ఎంతో నేర్చుకొని భవిష్యత్తులో దేశానికి మరింత సేవ చేస్తారని ప్రధాని మోదీ తెలిపారని ముక్తేష్ వెల్లడించారు. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 140 మంది యువ అధికారులకు ఈ సారి అవకాశం కల్పించామని చెప్పారు. ప్రస్తుతం ఢిల్లీలో ఎయిర్ పోర్టు నుంచి వివిధ హోటల్స్ వరకు 20 బృందాలు పని చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆ తర్వాత భారత్ మండపం, మీడియా

మిగతా 2లో...

## మారిన 40 నగరాల పేర్లు




న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు


కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పలు ప్రాంతాలు, వివిధ స్మారక నిర్మాణాలు, నగరాల పేర్లు మార్చడం మొదలుపెట్టింది. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పట్టణాల పేర్లు మారిపోయాయి. యూపీలో ఇప్పటి వరకు 40 ఊళ్ల పేర్లు, కొన్ని యూనివర్సిటీల పేర్లు మార్పు రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. అయితే దేశంలో ఇప్పటి వరకు ఏ నగరలా పేర్లు మారాయో చూద్దాం. ప్రధానిగా నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

మిగతా 2లో...

## ఎన్నికల వేళ.. విమోచనం..!

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కేంద్రంగా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ వార్ మొదలైంది. సీడబ్ల్యూసీ సమావేశాల తర్వాత...సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీని కోసం మూడు రోజుల క్రితం రక్షణ శాఖకు కాంగ్రెస్ పార్టీ దరఖాస్తు చేసుకుంది. సభ నిర్వహణకు కాంగ్రెస్ అనుమతి కోరింది. అదే రోజు బీజేపీ కూడా పరేడ్ గ్రౌండ్స్ లోనే...తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలన్న లక్ష్యంతో ఉంది. గతేడాది పరేడ్ గ్రౌండ్స్‌లోనే కేంద్రం ఆధ్వర్యంలో బీజేపీ సభ నిర్వహించింది. సెప్టెంబర్ 17న హైదరాబాద్ లో పోటాపోటీ కార్యక్రమాలతో రాజకీయం వేడెక్కింది. తెలంగాణలో ఎన్నికలకు పార్టీలన్నీ రెడీ అవుతున్నాయ్. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై స్క్రీనింగ్ కమిటీ కసరత్తు చేస్తోంది. బీజేపీ అభ్యర్థుల ఎంపిక పనిలో నిమగ్నమైంది. గెలుపే లక్ష్యంగా అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. రేపోమాపో తొలి జాబితాను విడుదల చేయనున్నాయి. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. ఇందుకోసం తెలంగాణ కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. హైదరాబాద్ వేదికగా సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహిస్తోంది. తద్వారా ఎన్నికల సమరశంఖం పూరించడమే కాకుండా...పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపాలని నిర్ణయించుకుంది. తెలంగాణ విమోచనం దినానికి ఎన్నికల ఎఫెక్ట్ పడనుంది. సీడబ్ల్యూసీ సమావేశాలను ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహిం చాలని కాంగ్రెస్

మిగతా 3లో...

## హాట్ సీట్.. మిర్యాలగూడ




నల్గొండ- ప్రభాత సూర్యుడు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో కీలకమై నియోజకవర్గం మిర్యాలగూడెం. ప్రస్తుతం ఇక్కడి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన భాస్కర్ రావు.. ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. 2018 ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ కారు గుర్తుపై గెలిచి రెండో సారి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

మిగతా 2లో...

## రెండు రోజులు 300 దరఖాస్తులు




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అధికార పార్టీ బీఆర్ఎస్ నుంచి 115 సీట్లకు అభ్యర్థులను సీఎం కేసీఆర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సైతం ఆశావహుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. తాజాగా బీజేపీ నేతల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఈ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహుల నుంచి సోమవారం నుంచి దరఖాస్తులు తీసుకుంటోంది. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 10న ముగియనుంది. అయితే తొలి రెండు రోజు రికార్డు స్థాయిలో 281 దరఖాస్తులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్

మిగతా 2లో...

## హైదరాబాద్‌లో మటన్ క్యాంటీన్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ ప్రాంతంలో మాంసాహార ప్రియులు ఎక్కువగా ఉండే సంగతి తెలిసిందే. ఇక్కడి సంప్రదాయం ప్రకారం ప్రతి పెళ్లిలోనూ లేదా కర్మల్లాంటి కార్యక్రమాల్లోనూ మాంసాహారాన్ని అధిక మంది వడ్డిస్తూ ఉంటారు. మటన్ విషయంలో పక్క రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువ వినియోగం తెలంగాణలో ఉంటుంది. అయితే, ఈ మధ్య మటన్ ధరలు బాగా పెరగడం సామాన్యులను ఇబ్బందికి గురి చేస్తున్నాయి. ఇలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తక్కువ ధరలకు నాణ్యమైన మటన్ బిర్యానీ, వేరే మాంసాహార వంటకాలను అందించడానికి రెడీ అయింది. దీనికోసం ప్రత్యేకంగా మటన్ క్యాంటిన్లు నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ గొర్రెలు, మేకల అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఈ వంటకాలను తయారు చేసి వడ్డించనున్నారు. ముందుగా హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ సమీపంలో ఉన్న శాంతినగర్ ఏరియాలో ఈ నెల 12న తొలి తెలంగాణ మటన్ క్యాంటీన్ ప్రారంభం కానుంది. ఇప్పటికే శాంతినగర్‌లో ప్రారంభించిన చేపల క్యాంటీన్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని అధికారులు చెబుతున్నారు. దీంతో గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య మటన్ క్యాంటీన్ పై ఫోకస్ పెట్టింది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌ల మద్దతుతో మటన్ క్యాంటీన్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఫెడరేషన్ కేంద్ర కార్యాలయం సమీపంలో క్యాంటీన్‌ను నిర్మించారు. ముందుగా హైదరాబాద్‌లో ప్రారంభించి అనంతరం అన్ని జిల్లా కేంద్రాలలోనూ మటన్ క్యాంటిన్లు ప్రారంభిస్తామని సమాఖ్య చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ వెల్లడించారు.

మిగతా 2లో...

## తాజ్‌కృష్ణాలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్ తాజ్ కృష్ణ హోటల్ లో కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ అధ్యక్షత వహించారు. మాజీ టీపీసీసీ ఛీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు పలువురు స్క్రీనింగ్ కమిటీ సభ్యులు హాజర య్యారు. అభ్యర్థుల ఎంపికపై రాష్ట్ర స్థాయిలో కసరత్తు తుది దశకి చేరుకుంది. బుధశారం తుది నివేదిక రూపొందిం చనున్న స్క్రీనింగ్ కమిటీ, సాయంత్రం సీల్డ్ కవర్లో సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి నివేదిక ను పంపింది.

# మారిన 40 నగరాల పేర్లు

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టిన తరువాత 2014 నుంచి ఇప్పటి వరకు అనేక నగరాలు, చారిత్రక ప్రదేశాలు, ప్రాంతాల పేర్లను మార్చారు. అలహాబాద్ నగరం పేరును ప్రయాగ్‌రాజ్‌గా, గుర్గావ్ పట్టణాన్ని గురుగ్రామ్‌గా, ఫైజాబాద్ జిల్లా పేరును అయోధ్య జిల్లాగా మార్చారు. అలాగే, మొఘల్ గార్డెన్‌ను- అమృత్ ఉద్యాన్‌గా, రాజ్‌పథ్- కర్తవ్యపథ్‌గా, అలహాబాద్ ? ప్రయాగ్‌రాజ్‌గా, ఫిరోజ్ షా కోట్ల స్టేడియా ? ఆరుణ్ జైట్లీ స్టేడియంగా, మొఘల్ సరాయ్ జంక్షన్- దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ జంక్షన్‌గా పేరు మారింది. త్వరలోనే లక్నో పేరును కూడా లక్ష్మణ నగరిగా మార్చనున్నట్లు తెలుస్తోంది. ఓవైపు ఈ నగరాల పేర్ల మార్పు వ్యవహారం నడుస్తుండగానే.. మరోవైపు ఏకంగా దేశం పేరు మార్చేందుకు కేంద్రం సిద్ధమైనట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటి నుంచో చెబుతున్నట్లుగా ఈ వలసవాద చిహ్నాలను తొలగించే ప్రక్రియలో భాగంగా ఇండియా పేరుకు కూడా చరమగీతం పాడాలనే కేంద్రం భావిస్తోంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఈ విషయంలో ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తూ వస్తున్నాయి.

### పేర్లు.. మార్పులు..

- అలహాబాద్‌ను ప్రయాగ్‌రాజ్‌గా,
- గుర్గావ్‌ను గురుగ్రామ్‌గా
- ఫైజాబాద్ జిల్లాను అయోధ్య జిల్లాగా,
- మొఘల్ గార్డెన్‌ను- అమృత్ ఉద్యాన్‌గా,
- రాజ్‌పథ్- కర్తవ్యపథ్‌గా,
- ఫిరోజ్ షా కోట్ల స్టేడియం ? ఆరుణ్ జైట్లీ స్టేడియంగా,
- మొఘల్ సరాయ్ జంక్షన్- దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ జంక్షన్,
- నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును ప్రధానమంత్రుల మ్యూజియంగా మారుస్తూ కేంద్రం నిర్ణయం.

దేశంలో పలు నగరాల పేర్లు మారుస్తూ బీజేపీ ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు ఎలా ఉన్నా, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం ఇటీవల బీజేపీ- కాంగ్రెస్ మధ్య పెద్ద అగాధాన్ని సృష్టిస్తోంది. ఢిల్లీలోని నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును.. మోదీ ప్రభుత్వం మార్చడం వల్ల కాంగ్రెస్ కేంద్రంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీలో జవహర్‌లాల్ నెహ్రూ అధికారిక నివాసంగా ఉన్న తీన్‌మూర్తి భవన్ చుట్టూ గతంలో రగడ రాజుకుంది. ఈ భవనంలో ఉన్న నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును.. ప్రధానమంత్రుల మ్యూజియంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హాట్‌టాపిక్‌గా మారింది. మొదటి నుంచి దేశంలోని పలు నగరాలకు పునః నామకరణం చేస్తూ వస్తోంది బీజేపీ. ముఖ్యంగా యూపీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలోని పలు నగరాల పేర్లు మార్చేశారు. గతంలో కర్నాటకలోనూ బీజేపీ ప్రభుత్వం అదే చేసింది. మహారాష్ట్రలో సైతం కొన్ని నగరాల పేర్లు మారాయి. ఇక తెలంగాణలో కూడా తమ పార్టీ అధికారంలోకి వచ్చాకా పలు నగరాల, ప్రాంతాల పేర్లు మారుస్తామని చెబుతోంది. ఇలా పట్టణాలు, నగరాలకే పరిమితమైన పేర్ల ఏకంగా దేశం పేరు మార్పు వరకు వచ్చింది. వలసవాద గుర్తులను తొలగించాలని ప్రధాని నరేంద్రమోదీ అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. మరుగున పడిఉన్న భారతదేశ సంస్కృతిని మళ్లీ వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అనేక సందర్భాల్లో చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే.. 75 ఏళ్లుగా ఇండియాగా పిలవబడుతున్న మన దేశానికి ఒకే పేరు శాశ్వతంగా ఉండేలా చర్యలు తీసుకుంటోంది కేంద్ర ప్రభుత్వం. ఇందుకు జీ?20 సదస్సే సరైన సమయం అనుకుంది. అందుకే ఈ సదస్సుకు తరలివస్తున్న ప్రపంచదేశాధినేతలకు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరుతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందుకు ఇన్విటేషన్ పంపారు. ఈ ఇన్విటేషన్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది.

# హైదరాబాద్‌లో మటన్ క్యాంటీన్

(మొదటిపేజీ తరువాయి)

గొర్రెల పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలో గొర్రెల సంఖ్య పెరిగిందని అన్నారు. అయినా మటన్ ధరలు తగ్గకపోవడంతో ప్రభుత్వ ఆధ్వర్యంలో మటన్ క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 12న తొలి క్యాంటిన్ ఏర్పాటు ఉంటుందని చెప్పారు. మటన్ క్యాంటిన్ మేలురకం గొర్రెలు లేదా మేకల నుంచి సేకరించిన మటన్ తో వంటకాలు చేయనున్నారు. మటన్ బిర్యానీ, కీమా, తలకాయ కూర, మటన్ టిక్కా వంటి అన్ని రకాల మాంసాహార వంటకాలు సరసమైన ధరలకు విక్రయిస్తామని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ప్రభుత్వ ప్రోత్సాహం వల్లే గొర్రెలు, మేకల ఉత్పత్తి బాగా పెరిగిందని అధికారులు తెలిపారు. ప్రాథమిక పెంపకం దారుల సొసైటీల ద్వారా గొర్రెల పెంపకందారులు లాభాలు గడిస్తున్నారని అన్నారు. ప్రైమరీ బ్రీడర్ సొసైటీలను ఇప్పుడు ఏర్పాటు చేయనున్న మటన్ మార్కెట్‌లకు కనెక్ట్ చేస్తామని అధికారులు చెబుతున్నారు. తద్వారా నేరుగా మటన్ విక్రయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్న మటన్ క్యాంటిన్లలో కురుమ, యాదవ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని అధికారులు చెబుతున్నారు. పశు సంవర్ధక శాఖ, పర్యాటక శాఖ, ఇతర శాఖల సమన్వయంతో ఈ క్యాంటిన్లను సక్సెస్‌ఫుల్ గా నిర్వహిస్తామని అన్నారు.

# జీ-20 @ యువ అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

బృందాల సమన్వయం వంటి వాటికి మరో 100 మంది అవసరం ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేసేందుకు వాలంటీర్లను తీసుకోవడం లేదని వివరించారు. కేవలం ప్రభుత్వంతో కలిసి పని చేసిన అనుభవం ఉన్నవారిని మాత్రమే భాగస్వాములను చేస్తున్నామని ముక్తేష్ తెలిపారు. జీ 20 సదస్సు నేపథ్యంలో సెప్టెంబరు 9వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ డిన్నర్‌కు ఆహ్వానిస్తూ పంపిన ఆహ్వాన పత్రికల్లో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని రాశారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ట్వీట్ చేశారు. ప్రభుత్వం ఇలా రాయడంపై వివాదం చెలరేగింది. త్వరలో దేశం పేరు ఆంగ్లంలో కూడా భారత్‌గా మారే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వస్తున్నాయి.

**నిన్న ప్రెసిడెంట్... ఇవాళ ప్రైమ్ మినిస్టర్**

సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో జీ-20 సదస్సు జరగనున్న సంగతి తెలసిందే. అయితే జీ-20 డిన్నర్ మీటింగ్ ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పేర్కొవడం రాజకీయంగా సంచనం రేపిన సంగతి తెలిసిందే. ఇండియా పేరు కేంద్ర ప్రభుత్వం మార్చాలని ప్రయత్నిస్తోందటూ విపక్ష పార్టీలు పెద్ద ఎత్తున విమర్శలు చేశాయి. అయితే ఇప్పుడు తాజాగా మరో వివాదం మొదలైంది. సెప్టెంబర్ 9, 10వ తేదీల్లో జీ-20 సదస్సు జరగనున్న సంగతి తెలసిందే. అయితే జీ-20 డిన్నర్ మీటింగ్ ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పేర్కొవడం రాజకీయంగా సంచనం రేపిన సంగతి తెలిసిందే. ఇండియా పేరు కేంద్ర ప్రభుత్వం మార్చాలని ప్రయత్నిస్తోందటూ విపక్ష పార్టీలు పెద్ద ఎత్తున విమర్శలు చేశాయి. అయితే ఇప్పుడు తాజాగా మరో వివాదం మొదలైంది. ఇక వివరాల్లోకి వెళ్తే.. ఏసియన్-ఇండియా సమ్మిట్, ఈస్ట్ ఏసియా సమ్మిట్ లకు ప్రధాని మోదీ బుధవారం, గురువారం నాడు వరసగా హాజరుకావాల్సి ఉంది. అయితే ఇందుకోసం ఓ ప్రకటన విడుదల చేశారు. అందులో భారత ప్రధానిని.. ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియాకు బదులుగా ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ భారత్‌గా పేరు మార్పు చేశారు. దీంతో ఇప్పటికే పేరు మార్పుతో ఉన్న వివాదం మరింత ముదిరినట్లైంది. 20వ ఏసియన్-ఇండియా సమ్మిట్, ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా ఈ రెండు పదాలను కూడా ఒకే ప్రకటనలో విడుదల చేయడంతో కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టింది. ప్రధాని మోదీ ప్రభుత్వం ఎంతటి గందరగోళంలో ఉన్నారో అర్థమవుతుందని చెప్పింది. ఇండియా అనే పేరుతో విపక్షాలు ఏకమయ్యాయని అందుకే బీజేపీ నాయకులు డ్రామా చేస్తున్నారని ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా.. జీ-20 డిన్నర్ మీటింగ్ కోసం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు అధికారులు ఆహ్వానాన్ని పంపగా.. అందులో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని సంభోదించారు. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించున్నారు. అయితే ఇందులో ఇండియా పేరును భారత్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జోరుగా ప్రచారం నడిచింది. ఇదిలా ఉండగా మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు 28 విపక్ష పార్టీలు ఏకమైన సంగతి తెలిసిందే. అయితే విపక్ష పార్టీలు తమ కూటమికి ఇండియా అని పేరు పెట్టుకోవడం వల్లే.. బీజేపీ దేశం పేరు మారుస్తోందని విపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. మరోవైపు తమ కూటమి పేరును త్వరలోనే భారత్‌గా పేరు మారుస్తామని పలువురు నాయకులు చెబుతున్నారురాజ్యాంగ్ చదవండి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లో కీలక విషయాలు ప్రస్తావిం చారు. ఇండియా పేరుని భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వాదనల నేపథ్యంలో ఆయన క్లారిటీ ఇచ్చారు. రాజ్యాంగంలో "భారత్"అనే పేరు మెన్షన్ చేసే ఉందని తేల్చి చెప్పారు. సెప్టెంబర్ 9న జీ 20 సదస్సు ముగియనుంది. ఈ సందర్భంగా విపక్షాలకు ప్రత్యేక విందుకు ఆహ్వానించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అయితే...ఈ ఇన్విటేషన్ కార్డ్‌లో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉండటంపై విపక్షాలు మండి పడుతున్నాయి. దీనిపై స్పందించిన జైశంకర్... రాజ్యాంగంలో ఇండియా తో పాటు గా భారత్ అని కూడా పేర్కొన్నట్టు చెప్పారు. "ఇండియా అంటే భారత్. మన దేశ రాజ్యాంగంలోనూ ఈ పేరు ఉంది. విపక్షాలకు నా విజ్ఞప్తి ఒక్కటే. దయచేసి మన రాజ్యాంగాన్ని పూర్తిగా చదవండి. భారత్ అనే పదానికి ఓ అర్థం ఉంది.

# 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల వెట్‌రన్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

దూరంలోని నార్లపూర్ రిజర్వాయర్ లోకి నీటి ఎత్తిపోతలు వుంటాయి. ఈ సందర్భంగా కృష్ణమ్మ తల్లికి ప్రత్యేక పూజలు సీఎం కేసీఆర్ నిర్వహిస్తారు. అదే రోజు భారీ బహిరంగ సభ లో అయన మాట్లాడుతారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అడ్డంకులు తొలిగి కొలిక్కి వచ్చినందుకు గ్రామాల్లోని దేవాలయాల్లో స్వామివారి పాదాలను పాలమూరు జలాలతో అభిషేకం చేసి మన మొక్కులు చెల్లించు కుందం. దక్షిణ తెలంగాణ కు పండుగ రోజు. ఎన్నో మొక్కులు మొక్కితే, దైవకృపతో, ఇంజనీర్ల కృషి తో, పాలమూరు ఎత్తిపోతల పథకం అడ్డంకులు అధిగమించి సాకారమైందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసిన స్ఫూర్తితో పాలమూరు రంగారెడ్డిని పూర్తి చేయాలి. పట్టుదలతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను కొలిక్కి తేవడానికి జరిగిన కృషి లో కీలక పాత్ర పోషించిన సీఎంఓ అధికారులకు, ఇరిగేషన్ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు, శుభాకాంక్షలని సీఎం అన్నారు. పర్యావరణ అనుమతులతో పాటు అనేక అడ్డంకులను అధిగమించి చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో దక్షిణ తెలంగాణలోని పల్లె పల్లెకు తాగునీరు, సాగునీరు అందనున్నది. బంగారు తెలంగాణ లక్ష్యం సంపూర్ణం కానున్నదని సీఎం కేసీఆర్ అన్నారు.

## రెండు రోజులు 300
# దరఖాస్తులు

(మొదటిపేజీ తరువాయి)

సుభాష్ చందర్, మల్లేష్ కౌంటర్ ఇంచార్జీలుగా బీజేపీ నేతల నుంచి అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అప్లికేషన్లు తీసుకుంటున్నారు. బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న నేతలు ఎవరైనా మీడియాతో మాట్లాడినట్లు తెలిస్తే.. వారి అప్లికేషన్స్ పక్కన పెట్టాలని కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పరిశీలకులను ఆదేశించారు. ఎన్నికల్లో బీజేపీ విజయంపై ఫోకస్ చేయాలని, పార్టీ గెలుపు కోసం మాత్రం ఆలోచించాలని నేతలకు కిషన్ రెడ్డి సూచించారు. బీజేపీ టికెట్ కోసం నేతల నుంచి తొలిరోజు విశేష స్పందన లభించింది. మొత్తం 281 దరఖాస్తులు రాగా, వీటిని కేవలం 121 మంది నేతలు సమర్పించారు. అంటే ఒక్కో నేత దాదాపు 3 స్థానాల నుంచి సీట్లు ఆశిస్తున్నారు. తమకు ఎక్కడి నుంచి సీటు వస్తుందో అర్థం కాక, అప్లికేషన్ ఫీజు కూడా లేకపోవడంతో ఆశావహులంతా 3 చోట్ల టికెట్ ఆశిస్తూ దరఖాస్తులు సమర్పించారు. తొలి ప్రాధాన్యత సీటు దక్కపోతే, వేరే చోట నుంచి బరిలోకి దిగాలని ఆశిస్తున్నారు. సెప్టెంబర్ 10న దరఖాస్తుల గడువు ముగియనుండగా.. అప్పటివరకూ వెయ్యికి పైగా అప్లికేషన్లు వస్తాయని పార్టీ అధిష్టానం అంచనా వేస్తోంది. రవి ప్రసాద్?గౌడ్ నుంచి తొలి దరఖాస్తు వచ్చింది. సికింద్రాబాద్ అసెంబ్లీ స్థానానికి ఆయన దరఖాస్తు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి సామ రంగారెడ్డి, వేములవాడ నుంచి తుల ఉమ, భద్రాచలం నుంచి మాజీ ఎమ్మెల్యే కుంజర్ల సత్యవతి దరఖాస్తు చేశారు. అప్లికేషన్ ఫీజు లేకపోవడంతో సరూర్?నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఏకంగా మహేశ్వరం, ఎల్బీనగర్, ముషీరాబాద్?తో పాటు సనత్?నగర్ నియోజకవర్గాలు (4 సీట్లకు) దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకుగానూ బీజేపీ తొలి అభ్యర్థుల జాబితాను సెప్టెంబరు 17 తరువాత ప్రకటించేలా కనిపిస్తోంది. ఎలాంటి విభేదాలు, రెండో ఆప్షన్ లేని 35 నుంచి 40 నియోజకవర్గాల అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేయనుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ సైతం ఒక్క జాబితా కూడా విడుదల చేయలేదు. హస్తం పార్టీ తొలి జాబితా తరువాత బీజేపీ రెండో విడత అభ్యర్థుల జాబితాను విడుదల చేసే ఛాన్స్ ఉంది. పరిస్థితులకు అనుగుణంగా మూడు, లేదా నాలుగు దఫాలుగా అభ్యర్థుల జాబితాను బీజేపీ విడుదల చేయాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోందటిక్కెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను జిల్లా, రాష్ట్ర, కేంద్ర పార్టీ స్థాయిలో మూడు దశలో నియోజకవర్గాలవారీగా పరిశీలించనున్నారు. నియోజకవర్గం నుంచి ముగ్గురు పేర్లను ఫైనల్ చేయగా.. చివరగా అధిష్టానం అభ్యర్థి పేరును ప్రకటించనుంది.

# గణేష్ ఉత్సవాలపై సమీక్ష

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

గ్రేటర్ హైదరాబాద్ లో జరిగే గణేష్ ఉత్సవాల ఏర్పాట్ల పై జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత , కమిషనర్ రోనాల్డ్ రోస్ , భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, హెచ్ఎండీయే, అర్ అండ్ బి, అగ్నిమాపక, హెల్త్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు పాల్గోన్నారు. సెప్టెంబర్ 18 న వినాయక చవితి, సెప్టెంబర్ 28 న సామూహిక గణేష్ నిమజ్జనాలు వుంటాయి..

# హాట్ సీట్.. మిర్యాలగూడ

(మొదటిపేజీ తరువాయి)

2023 ఎన్నికల కోసం కూడా గులాబీ బాస్ ఆయకే టికెట్ ఇచ్చారు. ఈ నియోజకవర్గ బీఆర్ఎస్ లో ఎలాంటి గ్రూప్ తగాదాలు లేకపోవడంతో ఆ పార్టీ నాయకత్వం గుండెల మీద చేతులు వేసుకుని ఉంది. మరో వైపు ఈ నియోజకవర్గం నుంచి మెజారిటీ పర్యాయాలు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ పరిస్థితి డైలమాలో ఉంది. నల్లగొండ జిల్లాలో అత్యధికంగా ఇక్కడి నుంచి 18 మంది కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి కూడా ఉన్నారు. డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ సైతం తనకే టికెట్ కావాలంటున్నారు. మరో వైపు గడిచిన నాలుగేళ్ళుగా మిర్యాల గూడ కాంగ్రెస్ లో అన్నీ తానై వ్యవహర్తిస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి (బి.ఎల్.ఆర్) టికెట్ కోసం గట్టి పోటీదారుగా ఉన్నారు. వీరే కాకుండా ఇంకా పలువురు టికెట్ ఆవిస్తున్నారు. తన తండ్రి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేకుండా.. పార్టీలో తన సీనియారిటీ కూడా పరిగణలోకి తీసుకుని టికెట్ కేటాయించాల్సిందేనని, ఒకే కుటుంబానికి రెండు టికెట్లు అన్న ప్రశ్నలు లేవనెత్తవద్దని, తన అర్హతలను పరిశీలించి, టికెట్ ఇవ్వాలని జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి కోరుతున్నారు. మరో వైపు మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక కౌన్సిలర్ స్థానాలు గెలిపించి, మున్సిపాలిటీలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా ఉన్నాని, తనకే టికెట్ కావాలని బి.ఎల్.ఆర్ డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు జానారెడ్డికి దగ్గరి అనుచరుడిగా ఉన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న డి.శంకర్ నాయక్ కూడా తన వాదన తాను వినిపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇక్కడి దరఖాస్తులను వడబోయడం టీ పీసీసీ నాయకత్వానికి విషమ పరీక్షే. 2014 ఎన్నికల్లో పార్టీ నుంచి గెలిచిన ఎన్.భాస్కర్ రావు బీఆర్ఎస్ లో చేరడంతో.. 2018 ఎన్నికల్లో బీసీ సంఘ నాయకుడు ఆర్.క్రిష్ణయ్యను కాంగ్రెస్ మిర్యాలగూడెం నుంచి పోటీకి దింపి చేతులు కాల్చుకుంది. అప్పటి వరకు ఆయన ఎల్.బి.నగర్ నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా కొనసాగరు. 2018 ఎన్నికల సమయంలో చివరి నిమిషంలో టీడీపీ నుంచి కాంగ్రెస్ కు మారి, మిర్యాలగూడెం టికెట్ దక్కించుకున్నారు. నియోజకవర్గంలో ఓటర్లు అందరికీ పరిచయమయ్యే సమయం కూడా ఆయనకు చిక్కలేదు. అంతే కాకుండా జిల్లా నాయకులు ఎవరూ ఆ ఎన్నికను భుజాన వేసుకోలేదు. జానారెడ్డి నాగార్జున సాగర్ నుంచి ప్రాతినిధ్యం వహించినా.. మిర్యాలగూడెం నియోజకవర్గంపైనా ఆయనకు పట్టు ఉంటుంది. నియోజకవర్గాల పునర్విభజన ముందుకు దామరచర్ల మండలం నాగార్జున సాగర్ లో ఉండేది. ఇక్కడ అత్యధికంగా ఉన్న గిరిజనలు ఓట్లు జానారెడ్డి చేతిలో ఉంటాయి. ఈ కారణంగానే మిర్యాలగూడెం టికెట్ ఖరారు విషయంలో జానారెడ్డి మాట చెల్లుబాటు అవుతుంది. ఆర్.క్రిష్ణయ్యను ఒక విధంగా జానారెడ్డి తీసుకువచ్చారన్న అభిప్రాయం కూడా ఉంది. మరి ఈ సారి నియోజకవర్గంలో మూడునాలుగేళ్లుగా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో పలుకుబడి పెంచుకున్న బి.ఎల్.ఆర్ కు టికెట్ ఇస్తారా...? లేదా తన తనయుడు రఘువీర్ రెడ్డి వైపు మొగ్గ చూపుతారా...? తన శిష్యుడు శంకర్ నాయక్ వైపు నిలుస్తారా? అన్న ప్రశ్నలు ఆసక్తి రేపుతున్నాయి.

మిర్యాలగూడెం నియోజవర్గం ఆవిర్భావం నుంచి ఇక్కడ అయితే కాంగ్రెస్, లేదంటే కమ్యూనిస్టులే గెలుస్తూ వస్తున్నారు. జాతీయ స్థాయిలో ఏర్పాటైన ' ఇండియా ' కూటమిలో కాంగ్రెస్ తో సీపీఎం కలిసి నడుస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్షాల మధ్య పొత్తు కుదిరితే.. సీపీఎం కోరుకునే స్థానాల్లో మిర్యాలగూడెం కూడా ఒకటి. ఇక్కడి నుంచి మూడు పర్యాయాలు గెలిచిన జూలకంటి రంగారెడ్డి ఈ సారి పోటీకి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పొత్తు కుదిరే పక్షంలో దాదాపుగా ఈ స్థానాన్ని కాంగ్రెస్, సీపీఎంకు వదులుకోవాల్సిన పరిస్థితులే ఎక్కువగా ఉంటాయి. ఒక వైపు కాంగ్రెస్ లో టికెట్ల పోటీ, మరో వైపు సీపీఎంతో పొత్తు.. ఇంకో వైపు ఉదయ్ పూర్ డిక్లరేషన్ మేరకు ప్రతీ లోక్ సభా నియోజకవర్గం పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలను బీసీలకు కేటాయించాలనే నిబంధన. గత 2018 ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన ఈ స్థానాన్ని బీసీలకే ఇవ్వాల్సిన అనివార్యత. ఈ పరిస్థితుల నేపథ్యంలో... మిర్యాలగూడెం కాంగ్రెస్ రాజకీయాలు ఆసక్తిగొల్పుతున్నాయి.

## సంపాదకీయం

# ఏ దేశమేగిన భారతీయులమే

అవును. మీరు చదువుతున్నది నిజం. ఇకపై మనం ఇండియన్స్ కాదు. భారతీయులం. ఇండియా పేరును భారత్‌గా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును కూడా ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ప్రపంచంలో కేవలం మన దేశానికి మాత్రమే రెండు పేర్లు ఉన్నాయి. కొన్ని దేశాలకు పాత పేర్లున్నా, అవి కొత్త పేర్లతోనే ఛలామణి అవుతున్నాయి. కానీ మనదేశాన్ని మాత్రమే ఇండియా, భారత్ అని పిలుస్తారు. విదేశాల్లో 'ఇండియా' గానే ఈ దేశం ప్రాచుర్యం పొందింది. ఇండియాను భారత్‌గా మార్చాలని సంఘ్ పరివార్ మొదట్నుంచీ కోరుతూనే ఉంది. ఇప్పుడు అది కార్యరూపం దాల్చే సమయం ఆసన్నమైంది. భారత ప్రభుత్వం మన దేశానికి ఒకే పేరును ఖాయపరుస్తూ దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లే. రాష్ట్రపతి కార్యాలయం నుంచి విడుదలైన ఓ ప్రకటన ఈ విషయాన్ని ఖాయపరుస్తోంది. జి'20 దేశాల ప్రతినిధుల గౌరవార్థం ఈనెల తొమ్మిదో తేదీ రాత్రి రాష్ట్రపతి భవన్ ఓ విందు ఇస్తోంది. ఆ ఆహ్వాన పత్రికపై 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ముద్రించి ఉంది. విదేశీయుల వద్ద ప్రస్తావించినప్పుడు మన దేశాన్ని 'ఇండియా' అనే సంబోధిస్తారు. కానీ అధికారిక కార్యక్రమంలో 'భారత్' అని ప్రస్తావించడం తప్పుగానో, అన్యాపదేశంగానో జరిగిన మార్పు కాదు. ప్రభుత్వ పెద్దల అనుమతితో జరిగిందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఈ మార్పుపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ వేదికగా విమర్శలు గుప్పించారు. 'రాజ్యాంగంలోని ఒకటో ఆర్టికల్ ప్రకారం భారత్ (ఒకప్పటి ఇండియా)రాష్ట్రాల యూనియన్‌గా ఉంటుంది' అని చదువుకోవాలి' అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. దేశం పేరు ఇండియా నుంచి భారత్‌కు మార్చాలనే వివాదం ఇప్పటిది కాదు. ఇప్పుడు అంటే సోషల్ మీడియా వాడకం పెరగడంతో 'భారత్' వివాదం ట్రెండింగ్‌లో ఉంది. అయితే దీనికంటే ముందు రెండు సార్లు దేశం పేరు ఇండియాను భారత్ అని పిలవాలని పిటిషన్లు నమోదయ్యాయి. అయితే వాటిని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఇండియాను భారత్ అని పిలవాలంటూ 2020లో కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మూడు సంవత్సరాల క్రితం కొట్టివేసింది. 2016లో కూడా ఇదే విధమైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తాజాగా రాష్ట్రపతి భవన్ మొదటగా, ఉ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే ప్రపంచ నేతలను విందుకు ఆహ్వానిస్తూ పంపిన ఆహ్వానంలో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా'కు బదులుగా 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని ఉండడంతో వివాదం మొదలైంది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ చరిత్రను వక్రీకరించి దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఈ పరిణామం ప్రతిపక్ష కూటమి ఇండియా, అధికార బీజేపీ మధ్య వివాదానికి దారితీసింది. బీజేపీ నేతలు సైతం ఎదురుదాడికి దిగారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ప్రతిపక్షాలకు గట్టిగానే సమాధానం ఇచ్చారు. మన దేశం పేరు భారత్ అని, అందులో ఎలాంటి సందేహం లేదన్నారు. భారత్‌ను భారత్‌గా కాకుండా ఏమని పిలుస్తామని ప్రశ్నించారు. అయితే, 'ఇండియా' పేరును 'భారత్'గా మార్చాలనే డిమాండ్ కొత్తది కాదు. గతంలో రెండు సందర్భాలలో సుప్రీంకోర్టులో పిటిషన్లు వచ్చాయి. 2020లో ఢిల్లీకి చెందిన ఓ వ్యాపారవేత్త రాజ్యాంగంలోని ఆర్టికల్ 1కి సవరణ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టికల్ 1(1) ప్రకారం, 'భారతదేశం, అంటే భారత్, రాష్ట్రాల యూనియన్‌గా ఉండాలి.' అధికారిక ప్రయోజనాల కోసం దేశాన్ని ఎలా పిలవాలనే దానిపై రాజ్యాంగంలో ఉన్న ఏకైక నిబంధన ఇది. పిటిషనర్ తన పిటిషన్‌లో 'ఇండియా' అనే పేరు గ్రీకు మూలానికి చెందినదని 'ఇండికా' అనే పదం నుండి వచ్చిందని చెప్పాడు. 'ఇండియా' అనే ఆంగ్ల పేరు దేశం సంస్కృతి, సంప్రదాయానికి ప్రాతినిధ్యం వహించదని పేర్కొన్నారు. ఇండియాను భారత్‌తో భర్తీ చేయడం ద్వారా మన పూర్వీకులు కష్టపడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సమర్థించవచ్చని పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శరద్ బాబ్డే పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. భారత్, ఇండియా అనేవి రెండూ రాజ్యాంగంలో ఇవ్వబడిన పేర్లేనని, ఇండియా ఇప్పటికే రాజ్యాంగంలో 'భారత్' అని పిలుస్తున్నారని అన్నారు. 2016లో ఇదే విధమైన పిటిషన్‌ను రాగా అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఠాకూర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా తిరస్కరించింది. సిజేఐ స్పందిస్తూ ప్రతి భారతీయుడికి దేశాన్ని 'భారత్' లేదా ఇండియా అని పిలవడాన్ని ఎంచుకునే హక్కు ఉందని చెప్పారు. ఒక పౌరుడు దేశాన్ని ఏమని పిలవాలో సుప్రీంకోర్టు నిర్ణయించలేదన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 మన దేశాన్ని ఏమని పిలువాలనేది నిర్దేశించే కీలకమైన నిబంధన. ముసాయిదా ఆర్టికల్ 1 సెప్టెంబర్ 18, 1949న రాజ్యాంగ సభ ద్వారా ఆమోదించబడింది. చర్చల సమయంలో భారత్, హిందుస్థాన్, హింద్, భరతభూమి, భరతవర్ష్ అంటూ అనేక సూచనలు వచ్చాయి. కొంతమంది డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు భారత్‌కు ప్రాధాన్యత ఇవ్వగా మరికొందరు ఇండియాగా పిలవాలని సూచించారు. చివరకు రాజ్యాంగ సభ ఈ ప్రకటనకు ఆమోదం తెలిపింది. 'ఇండియా అంటే భారత్ అని, రాష్ట్రాల యూనియన్‌గా ఉంటుంది' అని ఆమోద ముద్ర వేసింది. 'ఇప్పుడు రాష్ట్రాల యూనియన్ అనే మాట కూడా ప్రమాదంలో పడింది' అని ఆరోపించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ కూడా భాజపాపై నిప్పులు చెరిగారు. 'ఇండియాను మారుస్తానని తొమ్మిదేళ్ల కిందట భాజపా అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఇండియా పేరును మాత్రం మారుస్తోంది' అంటూ విమర్శించారు. 'ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌గా ఏర్పడటంతో కేంద్ర అధికార కూటమిలో ఆందోళన మొదలైంది. అందుకే 'ఇండియా' అనే పేరును భారత్‌గా మార్చాలనుకుంటోంది. రాబోయే ఎన్నికల్లో మాత్రం ప్రతిపక్షాల 'ఇండియా' కూటమి భాజపాను తరిమి తరిమి కొడుతుంది' అంటూ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. మెజార్టీ జనాల్లో మళ్లీ 'దేశభక్తి'ని నింపే విధంగా, ఆ భక్తి తమకు ఓట్లుగా మారేలా భాజపా చాలా వేగంగా పావులు కదుపుతోంది. మరి అతుకుల బొంత అయిన ప్రతిపక్షాల కూటమి... మోదీ టీం వర్క్‌ను ఎలా ఎదుర్కొంటుందో చూడాలి. ఏదేమైనా ఇకపై మనం ఇండియన్స్ కాకపోవచ్చు. ఏ దేశమేగినా ఇక భారతీయులమే అవుతాం.


## విమానాశ్రయంలో బంగారం, విదేశీ కరెన్సీ స్వాధీనం

రంగారెడ్డి- ప్రభాత సూర్యుడు

శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం, విదేశీ కరెన్సీ పట్టుపడింది. కువైట్, బెహరిన్ నుండి హైదరాబాద్ వచ్చిన ముగ్గురు ప్రయాణికుల నుండి 1.64 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులను చూసిన నిందితుఉ 1253 గ్రాముల బంగారాన్ని పురుషుల బాత్రూంలో వదిలేసి వెళ్లిపోయాడు. మరో ఇద్దరు ప్రయాణికుల నుండి లగేజ్ బ్యాగుల్లో బంగారం స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుండి దుబాయ్ వెళుతున్న మరో ప్రయాణికుడి నుండి 13.19 లక్షల విలువైన ఫారిన్ కరెన్సీ స్వాధీనం చేసుకున్నారు.

### నేడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు

# రావి నారాయణ రెడ్డి వర్ధంతి



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటానికి సారథ్యం వహించి, నిజాం రాచరికాన్ని తుదముట్టించ దానికి ఉప్పెనలా పైకెగసి, గుండెను కాగడాగా వెలి గించి, రైతాంగ గెరిల్లా సైనికులకు తెలంగాణ వెలుగు దారి చూపించి, విజయఢంకా మ్రోగించి, పల్లెపల్లెలో రైతాంగ పోరాటాన్ని పెను తుపాను లా హోరెత్తించిన విప్లవవీరుడు రావి నారాయణ రెడ్డి.రావి నారాయణరెడ్డి ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకుడు, నిజాం పాలన వ్యతిరేక విమోచనోద్యమకారుడు మరియు రాజకీయ నాయకుడు. జూన్ 4, 1908న భూస్వామ్య కుటుంబంలో నల్గొండ జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో జన్మించారు. ప్రాథమిక విద్య బొల్లేపల్లి, భువనగిరిలలో చదివారు. ఆ తర్వాత హైదరా బాదులోని రెడ్డి హాస్టల్ లో ఉండి హైస్కూలు పూర్తిచేశారు. చాదర్ ఘాట్ హైస్కూలులో ఎస్సెస్సెల్సీ, నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్ అభ్యసించారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. కాకినాడ వెళ్ళి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. గాంధీ సిద్ధాంతాలకు ఆకర్శితుడై స్వగ్రామం బొల్లేపల్లిలో ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. 1933లో హైదరా బాదులో ఏర్పాటైన హరిజన్ సేవా సంఘానికి కార్యదర్శిగా పని చేశారు. తొలినాళ్ళలో ఆర్యసమాజ్ ప్రభావానికి లోనైననూ చివరకు సోవియట్ రష్యా పురోభివృద్ధికి ఆకర్షితుడై కమ్యూనిష్టుగా మారినారు. 1934లో పోచంపల్లిలో సీతాదేవితో వివాహం జరిగింది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఈమె కూడా పాల్గొన్నది. 1941లో చిలకూరులో జరిగిన ఆంధ్రమహాసభకు, 1944లో భువనగిరి ఆంధ్రమహాసభకు, 1945లో ఖమ్మంలో జరిగిన సమావేశానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. 1944లో రావి అధ్యక్షత వహించిన భువనగిరి ఆంధ్రమహాసభలో అతివాద, మితవాద వర్గాల అభిప్రాయ భేదాల కారణంగా రెండుగా చీలిపోయింది. కమ్యూనిష్టు అధీనంలోకి వచ్చిన దానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. 1946-51 కాలంలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటంలో 4 వేల గ్రామాలకు చెందిన లక్షలాది ప్రజలు పాల్గొన్నారు. ఈ పోరాటం ఫలితంగా 10లక్షల ఎకలారల భూమి పేదరైతులకు దక్కింది. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికలలో రావి నారాయణరెడ్డి భువనగిరి నుంచి లోకసభకు పోటీచేసి దేశంలోనే అధికంగా (నెహ్రూ కంటె) మెజారిటీ సాధించారు. 1957, 1962లలో భువనగిరి నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 1957లో శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. రావి నారాయణ రెడ్డి 1967లో స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి విరమణ పొందారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. వందకుపైగా పాఠశాలలు, వసతి గృహాలు నిర్మించారు. భూమి లేని నిరుపేదలకు తన 200 ఎకరాల సొంత భూమిని దానం చేశారు. పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు బీబీనగర్ - నడికుడి మార్గం కోసం పోరాడారు. బొల్లేపల్లి పరిధిలోని నాగిరెడ్డిపల్లి రైల్వేస్టేషన్ కు ఉచితంగా స్థలాన్ని ఇచ్చారు. ఈ స్టేషన్ కు రావినారాయణరెడ్డి రైల్వేస్టేషన్ గా నామకరణం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా అమలులోకి రాలేదు. 1978లో ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి కళాప్రపూర్ణ బిరుదును అప్పటి గవర్నర్ శారదా ముఖర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. 1991 సెప్టెంబరు 7న మరణించారు. మరణానంతరం 1992లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు ప్రకటించింది.

# ఆ బ్రిడ్జిపై రాకపోకలు నిషేధం



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్‌లో భారీ వర్షాల కారణంగా జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిండిపోయాయి. అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మూసీ నది ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తోంది. దీంతో అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ముసారాంబాగ్ వంతెనపై రాకపోకలను నిలిపివేశారు. మూతపడిన వరద దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా.. మంగళవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ వరద కాల్వలుగా మారాయి. పలు ప్రాంతాల్లో మోకాళ్ల లోతుకు వర్షపు నీరు చేరింది. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని నగరవాసులకు జీహెచ్ఎంసీ అధికారులు విజ్ఞప్తి చేశారు. నగరంలోని పలు ప్రాంతాలు జలమయమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా పలుచోట్ల వాహనాలు కొట్టుకుపోయాయి. ప్రధాన రహదారులపైకి చేరిన వరద నీటిలో ద్విచక్రవాహనాలు, కార్లు ఇరుక్కుపోయి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ముసాపేట మెట్రో స్టేషన్ కింద వరద నీరు భారీగా నిలిచిపోయింది. దీంతో కూకట్ పల్లి వైపు వెళ్లే వాహనాలు, అక్కడి నుంచి ఎర్రగడ్డ వైపు వచ్చే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఆరంగర్ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సులు వరదలో చిక్కుకున్నాయి. దీంతో జీహెచ ్ఎంసీ, డీఆర్ఎఫ్, ట్రాఫిక్ పోలీసులు అతికష్టమ్మీద వారిని బయటకు తీశారు. బుధవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించిన నేపథ్యంలో నగరవాసులు అప్రమ త్తంగా ఉండాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. ఏదైనా సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్ 040-21111111, డయల్ 100, 9000113667కు కాల్ చేయాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్- మల్కాజిగిరి పరిసర ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఎఓఆ ప్రకారం, దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాల వెంబడి వాయువ్య మరియు ఆనుకుని ఉన్న పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. గంటకు 10-12 కి.మీ వేగంతో ఉపరితల గాలులు వీచే అవకాశం ఉన్నందున మంగళవారం నగరానికి ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# ఎన్నికల వేళ.. విమోచనం..!

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించింది. 17న సాయంత్రం హైదరాబాద్ సమీపంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతోంది. హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో సభ నిర్వహించేందుకు అనుమతి కోరామన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఈ నెల 6న కేసీ వేణుగోపాల్ హైదరాబాద్ వచ్చి...బహిరంగ సభ, సీడబ్ల్యూసీ సమావేశంపై సమీక్ష నిర్వహించనున్నారు. సీడబ్ల్యూసీ సమావేశానికి వచ్చే నేతలు ఈనెల 18 నుంచి ప్రచారం చేస్తారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ 17న మేనిఫెస్టో విడుదల చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు సిద్ధం చేస్తోంది. హోం మంత్రి అమిత్ షా, సోనియాగాంధీ సభలను తలదన్నేలా ఏం మెసేజ్ ఇవ్వాలన్న దానిపై బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. ఒకే రోజున ప్రత్యర్థి పార్టీల నేతల స్పీచ్‌లు ఉంటున్నందున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపే విమోచనా దినోత్సవాలపై ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తుండటంతో..ఆ రెండు పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు దీటుగా, పోటీగా ఏం చేయాలనే దానిపై గులాబీ నేతలు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబరు 17కు ప్రాధాన్యత ఉంది. నిజాం పాలన అంతమై భారత యూనియన్‌లో హైదరాబాద్ రాష్ట్రం విలీనమైన రోజును...ఒక్కో పార్టీ ఒక్కో విధంగా పాటిస్తోంది. విలీనం, విమోచనం, విద్రోహం లాంటి చర్చలు దీర్ఘకాలంగానే సాగుతూనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రెండేళ్లు దీన్ని అధికారికంగా నిర్వహిస్తోంది. బీజేపీ సెప్టెంబరు 17ను విమోచనా దినం గా పరిగణిస్తోంది. అధికార బీఆర్ఎస్ మాత్రం జాతీయ సమైక్యతా దినంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. అటు కాంగ్రెస్ పార్టీ...ఇటు బీజేపీ నేతలు పరేడ్ గ్రౌండ్ కోసం పోటీ పడుతున్నాయ్. రక్షణ శాఖ అధికారులు ముందు దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి అనుమతిస్తారా ? లేదంటే బీజేపీ సభకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

## అందరి చూపు.. కాంగ్రెస్ వైపు

### గడప గడపకు ప్రచార కార్యక్రమంలో పొంగులేటి



**ఖమ్మం - ప్రభాత సూర్యుడు :** అందరి చూపు... కాంగ్రెస్ వైపే ఉందని.... రాష్ట్రం యావత్తు హస్తం అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యనించారు. ఖమ్మం నియోజకవర్గ స్థాయి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని మూడవ డివిజన్ నుంచి బుధవారం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి తొలుత స్థానికంగా ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గ నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమ పథకాలను గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రూ.500కే వంట గ్యాస్, రూ. 5లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం, రెండు లక్షల రైతు రుణమాఫీ ఇంకా అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి రావాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఖచ్చితంగా కాంగ్రెస్ దే అధికారమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కార్పొరేటర్ లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు జగన్, ముస్తాఫా, కొప్పెర ఉపేందర్, ఓబీసీ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఇమామ్, దుంపల రవికుమార్, బోడా శ్రావణ్ కుమార్, గుడిపూడి రజనీకాంత్, కాంపాటి వెంకన్న, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, శ్రీ కళా రెడ్డి, బాణోత్ జ్యోత్స్న, ఆరీఫ్, కె. చంద్రశేఖర్, చల్లా రామకృష్ణ రెడ్డి, రాధాకృష్ణ, మొగిలిచర్ల సైదులు, ఉపేందర్, హెచ్. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ లో యువకుల చేరిక



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు :** జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 48 వార్డు తారకరామ నగర్ కు చెందిన యువకులు బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా యువకులకు ఎమ్మెల్సీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఉద్యోగ భద్రత కల్పించని ప్రభుత్వాన్ని గద్దె దింపాలి




**పెద్దపల్లి - ప్రభాత సూర్యుడు:** ఉద్యోగ భద్రత కల్పించని ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద చేస్తున్న సమ్మె బీఎస్పి ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత 6 రోజుల నుండి కాంట్రాక్టు ఉద్యోగస్తులు సమ్మె చేస్తున్నారని ముఖ్యమంత్రి ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దోపిడి పాలన చేస్తున్నారని విమర్శించారు. స్టాఫ్ నర్సులు, ఫార్మసీస్, సెకండ్ ఏఎన్ ఎం లకు ఉద్యోగ భద్రత లేక కరోనా సమయంలో ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తూ వస్తున్న వీరికి కనీస ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, హెల్త్ కార్డులు కూడా లేవని ప్రజల ఆరోగ్యం చూసుకునే వారికి కనీస ఆరోగ్య భద్రత ఇవ్వని ఈ ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో ఆలోచన చేయాలన్నారు. 23 సంవత్సరాల నుండి పబ్లిక్ హెల్త్ మేనేజర్ గా పనిచేస్తున్న వారికి రూ.13 వేల వేతనంతో చాలీచాలని జీవితాలను కొనసాగిస్తున్నారని వీటన్నింటికి చరమగీతం బహుజన రాజ్యం తెచ్చుకో వాల్లన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిల్ల శారద, పట్టణ ఉపాధ్యక్షులు మాచర్ల బబ్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, బివిఎఫ్ టీం చిన్ను, హనీ పాల్గొన్నారు.

## యాదవుల జోలికి వస్తే సహించేది లేదు



**పెద్దపల్లి - ప్రభాత సూర్యుడు:** తమ పై కవ్వింపు చర్యలకు ఎవరూ పాల్పడినా సహించేది లేదని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్ యాదవ్ హెచ్చరించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఉపాధ్యక్షుడు దారబోయిన నరసింహ యాదవ్, గొర్ల కాపరుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు తమ్ముడబో యిన ఓదెలు యాదవ్ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాకు చెందిన యాదవ సంఘం నాయకుడు వట్టే జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. జానయ్య ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటాడని భావించిన కొందరు నాయకులు కుట్రపన్నారని ఆరోపించారు. యాదవుల ఎదుగుదలను ఓర్వలేని వారికి వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. జానయ్యపై కుట్రలు మానుకో కపోతే రాష్ట్ర వ్యాప్తంగా యాదవుల మంతా ఏకమై సూర్యాపేట జిల్లా ముట్టడిస్తామని తెలిపారు. యాదవులకు ఏపార్టీ నుండి టికెట్ వచ్చినా వారీ గెలుపుకోసం కృషిచేస్తామని తెలిపారు. యాదవు లు ఐక్యంగా కలసి నడవాల్సిన అవసరం ఉందన్నారు. యాదవులకు రాజకీయపార్టీలు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఆవుల మల్లయ్య, పర్సవేన సమ్మయ్య, సలెంద్ర రాములు, మంద మల్లయ్య, కొమ్మ సతీష్, నక్క రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల నిర్లక్ష్యం

**కుత్బుల్లాపూర్-ప్రభాత సూర్యుడు :** పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి కొంపల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని (15) హాస్టల్ నుంచి రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా ఇంటికి వెళ్లింది. కొన్ని రోజులు ఇంటి దగ్గర గడిపిన విద్యార్థిని తిరిగి వాళ్ల తల్లిదండ్రులతో పాఠశాలకు చెందిన హాస్టల్ కు వచ్చింది. వచ్చిన గంట తర్వాత అదే పాఠశాలలో రెండు




సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసిన అబ్బాయి (17 ) తో సోమవారం ఉదయం 9:30 గంటలకు వెళ్లి అదే రోజు రాత్రి ఎనిమిది గంటలకు హాస్టల్ కు వచ్చింది. ఈ సంఘటనపై పాఠశాల ప్రిన్సిపాల్ ను మీడియా వివరణ కోరగా నిరాకరించడం గమనార్హం. ఈ విషయం తెలుసుకున్న అమ్మాయికి చెందిన సంరక్షకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని.. అబ్బాయి పాఠశాలకు చెందిన హాస్టల్‌కు వచ్చి అమ్మాయిని తీసుకెళ్లే ముందు అబ్బాయి ఎవరు అనేది క్రాస్ వెరిఫికేషన్ చేయకుండా పంపడంతో శ్రీ చైతన్య సిబ్బంది నిర్లక్ష్యమని.. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సీఐ ప్రశాంత్ తెలిపారు.

## రోడ్ల పనులు ప్రారంభించిన మంత్రి అమర్ నాథ్

**అనకాపల్లి - ప్రభాత సూర్యుడు :** నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా కేంద్రాన్ని మరింత సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ అన్నారు. పట్టణంలోని ముఖ్య మైన రోడ్లను అభివృద్ధి చేసేందుకు 12 కోట్ల రూపాయల విధులతో ఎంపీ సత్యవతి తో కలిసి శంకుస్థాపన చేశారు. విశాఖపట్నం ప్రధాన రహదారుల్లో ఏ విధంగా అభివృద్ధి జరిగిందో అదే విధంగా అనకాపల్లి జిల్లా కేంద్రంలో అభివృద్ధి చేస్తామని, వచ్చే దసరా నాటికి పనులు పూర్తి అవుతాయని మంత్రి అమర్నాథ్ అన్నారు.

# టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ కే సీతారామారావు




**నాగర్ కర్నూల్ - ప్రభాత సూర్యుడు:** నాగర్ కర్నూలు జిల్లాలో సెప్టెంబర్ 15వ తేదిన జరిగే టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం రెవిన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టెట్..2023 పరీక్షల ఏర్పాట్లతో అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. టెట్ పరీక్షలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధులు కావాలన్నారు. జిల్లాలోని నాగర్ కర్నూల్ పట్టణంలో 22 పరీక్ష కేంద్రాలు, కల్వకుర్తి పట్టణంలో 2 పరీక్ష కేంద్రాలు, అచ్చంపేట పట్టణంలో 6 పరీక్ష కేంద్రాలు, బిజినపల్లి మండల కేంద్రంలో 6 పరీక్ష కేంద్రాలల్లో టెట్టు పరీక్షలు నిర్వహించనున్నామని ఆయన వివరించారు. ఈ నెల 15వ తేదిన నిర్వహించే పరీక్షలో పేపర్.1, పేపర్‌బి2 ఉంటాయని తెలిపారు. టేట్టు పరీక్ష మొదటి పేపర్ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని, 36 పరీక్షా కేంద్రాలలో 8539 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అలాగే పేపర్. 2 పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 28 పరీక్షా కేంద్రాలలో 6468 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. మొత్తంగా 15007 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల భద్రత కోసం పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లు, ప్రశ్న పత్రాలకు రెవెన్యూ, విద్యా శాఖల సంయుక్తంగా పర్యవేక్షించనున్నాని ఆదేశించామన్నారు. పరీక్షల పర్యవేక్షణకు జిల్లా స్థాయి అధికారులను నోడల్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల నిర్వహణకు విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ జరిగే విదంగా, మునిపాలిటీ నుంచి శానిటేషన్, తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు గాలి, వెలుతురు ఉండే విధంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిభిరాలు కూడా ఏర్పాటు చేయాలని, మహిళ అభ్యర్థులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలని సూచించారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ చేపడుతున్నామని ఆయన వివరించారు. సెల్ ఫొన్లకు అనుమతి లేదని, ఆలాగే ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయాలను అనుసరించి ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. పరీక్షాల కేంద్రాల ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు, ఆర్టిఏ ఎర్రి స్వామి, డిపిఆర్ఓ సీతారాం, కలెక్టరేట్ ఈవో శ్రీనివాసులు ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, ఆర్టీసీ డిఎం టి దేవరాజ్ విద్యుత్ శాఖ ఎడిఈ ఆదిశేషయ్య, వైద్య ఆరోగ్యశాఖ తరపున నరసింహ, ఎస్బిసిఐ బాబు, మున్సిపల్ కమిషనర్లు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ తర్వాత పెరిగిన గుండెపోటులు


**ముంబై- ప్రభాత సూర్యుడు:** కరోనా వైరస్ ప్రపంచాన్ని అతాలాకుతలం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇండియాలో కరోనా విజృంభణ తర్వాత గుండెపోటు ముప్పు ఎక్కువగా పెరిగిందనే ఊహగానాలు వచ్చాయి. ముఖ్యంగా కరోనా వ్యాక్సిన్ ప్రభావం గుండెపోటు కేసులు పెరగడానికి ఏదైనా అనే అనుమానాలు ఎన్నో వచ్చాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో పరిశోధనలు నిర్వహిస్తోంది. ఇలాంటి సమయంలోనే ఇండియాలో ఉపయోగించిన కరోనా వ్యాక్సిన్లను.. గుండెపోటు ముప్పు పెరుగదలకు ఎలాంటి సంబంధం లేదని తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం పేర్కొంది. ఇండియాలో తయారైన కరోనా వ్యాక్సిన్‌లు సురక్షితమైనవేనని వెల్లడించింది. అయితే ఇందుకు సంబంధించిన నివేదిక.. పీఎల్‌ఓఎస్‌వన్ జర్నల్‌లో ప్రచురి తమైంది. భారత్ వ్యాక్సిన్‌లు సేఫ్ అని .. అసలు దేశంలో నమోదవుతున్న గుండెపోటుకు వ్యాక్సిన్‌లకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. అలాగే కరోనా టీకా తీసుకున్న వారిలో గుండెపోటు మరణాలు తక్కువగా ఉన్నట్లు గుర్తిం చామని.. ఈ అధ్యయయానికి నేతృత్వం వహించిన జీబీ పంత్ హాస్పిటల్‌కు చెందిన మోహిత్ గుప్తా పేర్కొన్నారు. వ్యాక్సిన్ తీసుకున్న అనంతరం అక్యూట్ మయోకార్డియల్ ఇన్‌ఫ్రాక్షన్ ఎప్పుడూ కూడా కనిపించడం లేదని తమ అధ్యయనంలో తేలినట్లు వెల్ల డించారు. ఇక హాస్పిటల్లో చేరిన ఏఎంఐ బాధితుల్లో.. వయసు, ధుమపానం, మధుమేహం కారణాల వల్లే మరణాల ముప్పు ఎక్కువగా కనిపించినట్లు పేర్కొన్నారు. మరో విషయం ఏంటంటే ఇది ఒక కేంద్రంలో జరిపినటువంటి అధ్యయనమని.. అలాగే ఇందుకు సంబంధించి కొన్ని పరిమితులు కూడా ఉన్నాయని పరిశోధకులు చెప్పారు. గుండెపోటు వచ్చిన తర్వాత బాధితుల మరణా లకు కరోనా వ్యాక్సిన్ ప్రభావం ఏదైన ఉందా లేదా.. అనే విషయాన్ని తెలుసుకునేందుకు గత ఏడాది మన దేశంలో అధ్యయనం జరిగింది. అయితే ఈ అధ్యయనం కోసం ఢిల్లీలోని జీబ్ పంత్ హాస్పిటల్‌లో ఆగస్టు 2021 నుంచి ఆగస్టు 2022 కాల వ్యవధిలో చేరిన దాదాపు 1578 మంది రోగుల సమాచారాన్ని విశ్లేషణ చేశారు. అయితే వీరిలో 1086 మంది కరోనా టీకా తీసుకున్నవారు ఉన్నారు. ఇక మిగిలిన 492 మంది టీకా తీసుకోని వారే ఉన్నారు. అయితే ఈ వ్యాక్సిన్ తీసుకున్న వారిలో దాదాపు 1047 మంది రెండు డోసులు తీసుకున్నారు. అలాగే మరో 4 శాతం మంది కేవలం ఒక్క డోసు మాత్రమే తీసుకున్నారు. అయితే గుండెపోటుకి కరోనా వ్యాక్సిన్‌కు అసలు ఎలాంటి సంబంధం లేదని అధ్యయనంలో తేలడం చర్చనీ యాంశమైంది. ముఖ్యంగా కరోనా వ్యాక్సిన్ తీసుకున్న వారికి ఇది ఉపశమనమిచ్చే సమాచారం. ఇదిలా ఉండగా 2020లో వచ్చిన కరోనా వైరస్ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను తలకిందులు చేసిన సంగతి తెలిసిందే.

## గణేశ్ ఉత్సవాలకు భారీ బందోబస్తు




**మేడ్చల్ - ప్రభాత సూర్యుడు :** ఈ నెల 18వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్, రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు, అన్ని పోలిస్టేషన్ ల ఎస్ హెచ్ ఓ లతో ఈరోజు నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లోని పౌరవిభాగాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## దక్షిణ ధృవానికి 600 కిలోమీటర్ల దూరంలో విక్రమ్..




**న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు:** అమెరికా స్పేస్ ఏజెన్సీ నాసాకు చెందిన లూనార్ రికన్నైసెన్స్' ఆర్బిటార్ ప్రస్తుతం చంద్రుడి చుట్టూ చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ శాటిలైట్‌కు .. చంద్రయాన్-3కి చెందిన విక్రమ్ ల్యాండర్ చిక్కింది. విక్రమ్‌ను ఆ ఆర్బిటార్ ఫోటో తీసింది. ఆ ఫోటోలను నాసా తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఆగస్టు 23వ తేదీన దక్షిణ ధృవానికి 600 కిలోమీటర్ల దూరంలో విక్రమ్ ల్యాండర్ దిగినట్లు నాసా పేర్కొన్నది. అయితే ఆగస్టు 27వ తేదీన నాసాకు చెందిన ఎల్ఆర్వో ఈ ఫోటోను తీసింది. ల్యాండింగ్ జరిగిన నాలుగు రోజుల తర్వాత ఆ ఫోటో తీశారు. విక్రమ్ ల్యాండర్‌ను 42 డిగ్రీల కోణంలో ఎల్ఆర్వో కెమెరా ఫోటో తీసినట్లు నాసా వెల్లడించింది. అయితే ఆ ల్యాండర్ నుంచి వెలు బడిన వాయువులు, అక్కడి నేలతో ఇంటరాక్ట్ కావడం వల్ల విక్రమ్ చుట్టూ ఆ బ్రైట్ వెలుతురు కనిపించినట్లు నాసా తెలిపింది. మేరీల్యాండ్లోని గ్రీన్బెల్ట్‌లో ఉన్న గోడార్డ్ స్పేస్ ఫ్లయిట్ సెంటర్ నుంచి ఎల్ఆర్వో కెమెరాలను నాసా మేనేజ్ చేస్తోంది. మరో వైపు ఇస్రో మంగళవారం చంద్రుడికి చెందిన 3డీ ఇమేజ్‌ను రిలీజ్ చేసింది.

## కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లకు న్యాయం చేయాలి

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకు ఐదారు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి. కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లకు ప్రతి నెల సకాలంలో వేతనాలు చెల్లించేలా చూడాలి. వివిధ కారణాలతో రెగ్యులరైజ్ చేయని వారిని తక్షణమే రెగ్యులర్ చేయాల టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి డిమాండ్ చేసారు. ఈ మేరకు అయన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఒక బహిరంగ లేఖ రాసారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ కాంట్రాక్ట్ ఉద్యోగులు, జూనియర్ లెక్చరర్లు కీలక భూమిక పోషించారు. తెలంగాణలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఉండవు.. అంతా సర్కార్ ఉద్యోగులే ఉంటరు.. సమైక్య పాలకులు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను చాలా బాధలు పెట్టిన్రు.. ప్రత్యేక రాష్ట్రం రాగానే ఒక్క సంతకంతో అందరినీ రెగ్యులర్ చేస్తా అని తెలంగాణ ఉద్యమ సమయంలో మీరు చాలా సార్లు హామీ ఇచ్చారు. అంతేకాకుండా 2014 టీఆర్ఎస్ మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని చేర్చారని అన్నారు. విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నా.. సకాలంలో నెలలుగా జీతాలు లేక వందలాది మంది అవస్థలు పడుతున్నారు. నెలల తరబడి జీతాలు రాక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి, ఈఎంఐలు సకాలంలో కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో వారంతా అప్పుల పాలవు తున్నారు. వాటిని సకాలంలో చెల్లించలేక మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. ధనిక రాష్ట్రమని చెప్పుకో వడమే తప్ప కాంట్రాక్ట్ లెక్చరర్స్ కు వేతనాలు చెల్లించలేని దుస్థితి మీ ప్రభుత్వంలో దాపురించింది. మరి దేశ భవిష్యత్తును నిర్ణయించే తరగతి గదుల్లో బోధించే లెక్చరర్లకు జీతాలు ఇవ్వకుండా వేధించడం ఏ మాత్రం క్షమార్హం కాదు. ఈ నేపథ్యంలో కాంట్రాక్ట్ లెక్చరర్లకు సకాలంలో జీతాలు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ఉంది. లేనిపక్షంలో వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలవడమే కాక వారి తరపున ప్రత్యక్ష కార్యచరణకు సైతం సిద్ధమవుతామని లేఖలో పేర్కొన్నారు.

### శ్రీ లోకమాత వార్షికోత్సవ వేడుకల

## కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆర్డీవో



**జగిత్యాల - ప్రభాత సూర్యుడు:** భక్తుల కొంగు బంగారం, కోరిన కోర్కెలు తీర్చే ఇలావేల్పు దైవం శ్రీ లోక మాత పోచమ్మ తల్లి దేవాలయ 61 వ వార్షికోత్సవం ఈ నెల 11 సోమవారం నుండి 14 గురువారం వరకు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలకు సంబంధించిన ఉత్సవ కరపత్రాన్ని జగిత్యాల ఆర్డీవో నర్సింహమూర్తి, పరిపాలనా అధికారి రాజమనోహర్ రెడ్డి లు ఆవిష్కరించారు. జగిత్యాల ఆర్డీవో నరసింహమూర్తి పాలనాధికారి రాజ మనోహర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్డీవో తోపాటు పాలనాధికారిని ఆలయ నిర్వహకులు శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215